# లవ్ గేమ్

ఆకెళ్ళ వెంకట సూర్యనారాయణ

ప్రసాద్ నా ప్రాణమిత్రుడు. మా ఇద్దరిదీ విడదీయరాని బంధం. ఒకే పెసరట్టు చెరి సగం తిన్నాం. ఒకే కప్పు కింద కలిసి బతికాం. బియస్సీ, అయిన తర్వాత నేను యం.యస్ సి చదివి కాలేజీలో డిమాన్‌స్ట్రేటర్‌గా స్థిరపడ్డాను. వాడు యం.కామ్ పూర్తిచేసి ఉద్యోగం రాక ఓ ట్యుటోరియల్ కాలేజీలో లెక్చరర్‌గా ఉంటున్నాడు. నాకు ఇల్లాలు, ఇల్లు రావటం మా ఇద్దరి మధ్య దూరాన్ని పెంచింది. కాని ఆత్మీయతను తగ్గించలేదు. ఏ ఆదివారాలో మా కలుసుకోవటం ఆ మాటా... ఈమాటా చెప్పుకోవటం ఉంటూ వచ్చింది.

అలాంటిది ఆరు ఆదివారాలు వాడు కనబడకపోయేసరికి కాస్త బెంగలాంటిది పుట్టుకొచ్చి వాణ్ణి పలకరించటానికి వెళ్ళాను. వాడు లేడు సరికదా... అసలు రూమ్‌కే రావటం లేదని అతని రూమ్మెట్ చెప్పేసరికి ఆశ్చర్యపోయాను. ఆ సాయంత్రం వాడు పనిచేస్తున్న ట్యుటోరియల్ కాలేజీలో గేలంవేసి వాణ్ణి పట్టుకున్నాను.

అరగంట పాటు వాణ్ణి ప్రశ్నలతో కార్నర్ చేసేసరికి అప్పుడు చెప్పుకొచ్చాడు వాడో అమ్మాయిని ప్రేమిస్తున్నాడట. వయసుకి తగ్గ పనే కదా! నేనేం ఆశ్చర్యపోలేదు. ఏ వయసు కాముచ్చట అన్నారు. ఆ మాటే పైకి అనేసి వాణ్ణి ఆశీర్వదించేసేను.

ఆ తర్వాత మేం కలుసుకోవటం తగ్గింది. కనబడినా అతగాడు రకరకాల మూడ్స్‌లో ఉండేవాడు. 'ఏమిట్రా?' అని నిలదీస్తే... "ఆమె దర్శనమే పున్నమి...లేకుంటే అమావాస్య" అనేవాడు.

ఎప్పుడైనా కల్సినపుడు ఆమె గురించి ఒకటీ అరా వివరాలు చెప్పేవాడు. ఆపిల్లకిరవై ఏళ్ళు... బి కామ్ ఫైనల్. సన్నజాజి, గులాబీ కాదుకాని బంతిపువ్వులాంటి అందమట (మరి అదేమిటో నాకర్థం కాలేదు) ఎత్తు అయిదడుగుల రెండంగుళాలు. మనసు మల్లెపువ్వులు. ఇతన్ని చూడగానే ఆ కళ్ళలో మతాబులు వెలుగుతాయట. అతను ఇచ్చినదైనా తిరస్కరిస్తే... ఆమె మనసు నొచ్చుకుంటుందట ఆమె. అతన్ని ప్రేమించటమే కాదు ఆరాధిస్తోందని సిగ్గుపడుతూ చెప్పేడు మావాడు.

నేను పెద్దగా ఆశ్చర్యపోలేదు. మావాడి పర్సనాలిటీకి, వాడి ప్రవర్తనకు ఏ ఆడపిల్లయినా మనసు పారేసుకోవటం కాదు... వాడి పాదాల దగ్గర పెట్టడం గ్యారంటీ. అందం-చందం..., చదువు-సంధ్య, వినయం-వివేకం.. ఉన్న మగాడ్ని ఏ ఆడది ప్రేమించదండీ? ప్రేమిస్తుంది.

ఈ ప్రేమలో పడ్డ తర్వాత వాడు మా ఇంటికి రావటం తగ్గించేశాడు. లవ్ ఈజ్ బ్లైండ్ అనగా ప్రేమ గుడ్డిది. ఆ గుడ్డివాడికి మా ఇంటికి దారెలా తెలుస్తుంది? ఆ రకంగా...మా ప్రసాద్ ప్రేమకథలో నిండా మునిగిపోయి ఉండగా ఓ శుభముహూర్తాన ఆ కథలో నేనూ సడన్‌గా దూరబడిపోయాను.

అదెలా జరిగిందంటే

"నమస్కారం మాష్టారూ!" [illegible] ఆడపిల్ల పలకరింపుతో ఆగిపోయాయి కాళ్ళు

ఎవరమ్మా ఏంకావాలి? మెల్లిగా అడిగేను

[ఎంతైనా ఆమె నా కాలేజీ స్టూడెంట్ -

ఆమె తలొంచుకుంది. నేను ఆశ్చర్యంగా చూశాను.

"మీరూ.. ప్రసాద్‌గారు స్నేహితులు కదా?" ఆమె తలొంచుకునే అడిగింది

తెల్లబోవటం నా వంతయింది.

ఆమె మళ్ళీ అదే ప్రశ్న అడిగింది. నేను తలూపేను

"ఆయనకు ఒంట్లో బావుందా?" మరో ప్రశ్న. ఈ ప్రశ్న నాకు మరికాస్త ఆశ్చర్యాన్ని పెంచింది

"అతను మీకు తెలుసా?"

"ఊ! మా అన్నయ్య, ప్రసాద్ ఫ్రెండ్స్. ఆయన కనపడటం లేదు. ఎలా ఉందో ఏంటో! ఓసారి రూమ్‌కెళ్ళి చూసిరండి సార్!"

నా సమాధానం కోసం ఎదురుచూడలేదు. ఆమె వెళ్ళిపోయింది

ప్రసాద్ మీద ఆమెకా ప్రత్యేకాభిమానం ఎందుకో నాకు అర్థం కావటానికి కొన్ని నిమిషాలు పట్టింది "అరి పిడుగా...నువ్వు ప్రేమించేది... నా స్టూడెంట్‌నా" అనుకున్నాను.

ఆ సాయంత్రం నేను వెళ్ళేసరికి ప్రసాద్ నిజంగా మంచంమీదే ఉన్నాడు. ఆమె సిక్త్ సెన్స్‌కి ఆశ్చర్యపోయాను. ఆమె ఎంక్వయిరీ విషయం వాడితో చెప్పేను.

"అదే బ్రదర్ హార్మొని అంటే...ఇద్దరి మనసులు కల్సినపుడు ఒకరిగుండె స్పందన కూడా రెండోవారికి వినిపిస్తుంది! అన్నాడు

"సర్లే ఈ ఫీవర్ తగ్గేదాకా ఇంటికొచ్చెయి... మీ వదినగారి చేతి పత్యం తిని వద్దువుగాని" అన్నాను.

"వద్దు గురూ! అసలే...ఆమె...కారీయింగ్ ఆమెను ట్రబుల్ చేయకు ఐవిల్ బి ఆల్‌రైట్... ఇన్ డే ఆర్ టూ" అన్నాడు వాడు.

ఆ రకంగా వాడు ఆహ్వానాన్ని కొట్టిపారేశాక చేసేదిలేక తిరిగొచ్చాను.

ఆ తర్వాత పదిరోజులపాటు నేను పొలం పనులమీద స్వగ్రామం వెళ్ళి ఆరోజే కాలేజీకి వచ్చాను. రాధిక కనబడింది.

"ప్రసాద్ నిన్ననే పత్యం తీసుకున్నారు. మిమ్మల్ని ఒకసారి కలవమన్నారు" అందామె.

ఈసారి నేను క్రితంటి సారంతగా ఆశ్చర్యపోలేదు. "అలాగే కలుస్తాను నీ ఆందోళన తగ్గిందా?" అడిగేను

ఆమె సిగ్గుగా తలొంచుకుంది బుగ్గమీద మందారాలు పూశాయి "ఉంటాను సార్..." అంటూ రెండడుగులు వేసి మళ్ళా వెనక్కి వచ్చింది

"ప్రసాద్‌గారు రూమ్‌లో లేరు మా ఇంట్లో ఉన్నారు" అందామె తలొంచుకునే నేను

**ఆ సాయంత్రం నేవెళ్ళేసరికి....మావాడు మణుగుడుపు పెళ్ళికొడుకులా మంచంమీద కూర్చుని ఏపిల్ ముక్కలు తింటున్నాడు. రాధిక, తల్లీ మా వాడికి సపర్యలు చేస్తున్నారు. జరిగితే జబ్బంత భోగంలేదని ఎందుకన్నారో...**

ఆశ్చర్యంగా చూశాను అది ఓరకంటని గమనించి
"ఆయనకు ఒంట్లో బాగోలేదని తెల్సి-అన్నయ్య వెళ్లి ఇంటికి తీసుకొచ్చాడు. వాళ్లిద్దరు స్నేహితులు లేండి" అందామె

"అలాగా" అని ఊరుకున్నాను

ఆమె చిన్న స్లిప్ మీద తన ఇంటి అడ్రస్ రాసిచ్చి వెళ్లిపోయింది

ఆ సాయంత్రం నేవెళ్లేసరికి... మా వాడు మణుగుడుపు పెళ్లికొడుకులా మంచం మీద కూర్చుని ఏపిల్ ముక్కలు తింటున్నాడు రాధిక-



తల్లీ మా వాడికి సపర్యలు చేస్తున్నారు జరిగితే జబ్బంత భోగం లేదని ఎందుకన్నారో...నాకా రోజే బోధపడింది.

రాధిక తల్లి ఇంచుమించు మావాడ్ని కాబోయే అల్లుడనే ధోరణిలో చూడటం నేను గమనించేను.

'ఆడపిల్ల పెళ్లి' అంటేనే సమస్య అయిపోతున్న ఈ రోజుల్లో ప్రసాద్‌లాంటి అల్లుడు వాళ్లకి దొరకటం వాళ్ల అదృష్టమేగా.

పలకరింపులు.... కుశల ప్రశ్నలు అయిన తర్వాత నేను తిరిగొచ్చేశాను. పరాయి ఇంట్లో అంతకంటే ఏం మాట్లాడతాం.

ఇది జరిగిన నెల్లాళ్లకు మా వాడికి బేంకులో క్లర్క్ ఉద్యోగం తన్నుకొచ్చింది తన్నుకొచ్చిందని ఎందుకన్నానంటే మావాడెప్పుడో ఆ బేంకు పరీక్ష రాసాడు ఆ తర్వాత ఆ పరీక్షమీద కోర్టు కేసు పడటంతో ఆ విషయం మావాడు మర్చిపోయాడు. ప్రభుత్వ ఉద్యోగానికి వయసింక సరిపోదని ప్రైవేట్ ట్యుటోరియల్ కాలేజీలో పనిచేసుకుంటున్నాడు. అలాంటి సమయంలో వచ్చిందా ఉద్యోగం

ప్రసాద్ మీద అన్ని ఆశలు వదులుకుని ఎక్కడో పల్లెటూర్లో బతుకు వెళ్లబుచ్చుకుంటున్న అతని తల్లిదండ్రులు అతని వెతుక్కుంటూ వచ్చారు. ఉద్యోగానికి ట్రైనింగ్‌కి వెళ్తూ ప్రసాద్ ఇంటికొచ్చి చెప్పి వెళ్లాడు.

ఆ తర్వాత మరెవరో చెప్పటం 'ఈ ఊళ్లోనే బేంకులో పోస్టింగ్ వచ్చిందనీ-' కాని ప్రసాద్ నన్ను కలియలేదు. నా పనుల ఒత్తిడిలో నేనుండిపోయాను అకస్మాత్తుగా మా ఊరి నుంచి మా బాబయ్య ఆయన కూతురు దిగటం నన్ను ఆశ్చర్యపరచకపోయినా ఆయన చెప్పిన విషయం ఆశ్చర్యపరిచింది

ప్రసాద్‌కి-బాబాయి కూతురికీ పెళ్లి చూపులట పిల్లని ఈ ఊరే తీసుకురమ్మని వాళ్ళు కోరటం వల్ల తీసుకు వచ్చేడట

ప్రసాద్-నేను ప్రాణ స్నేహితులమని మా ఆవిడ చెప్పటంతో బాబాయ్ ఎంతో ఆనందించేడు

"ఒరేయ్ రెండు వైపులా నువ్వే పెద్దవురా" అన్నాడు

బాబాయి చెప్పిన విషయం జీర్ణం చేసుకుంటానికి నాకు చాలా సేపే పట్టింది.

ఇంతకీ రాధిక ఏమైంది? ప్రసాద్...రాధిక ప్రేమ ఏమైంది? ఇంతలో ప్రసాద్‌లో మార్పుకి కారణమేంటి? నా ప్రశ్నలకు సమాధానం దొరికేవరకు నేను తొందరగా పడదల్చుకోలేదు ఊరుకున్నాను బాబాయికేవిషయం చెప్పలేదు

ఆ సాయంత్రం ప్రసాద్...తల్లీదండ్రి పెళ్లి చూపులుకొచ్చారు ప్రసాద్ అంత ఆప్యాయంగాను పలకరించేడు. ఈ రకంగా బంధుత్వం కలియటం ఆనందదాయకమన్నాడు

బాబాయి అతని తల్లిదండ్రులు ఇచ్చి పుచ్చుకోవటాల విషయం చర్చించుకుంటుంటె నేనుండ

బట్టలేక ప్రసాద్ చేయి పట్టుకుని గదిలోకి తీసుకెళ్ళాను.

"ఏమిట్రా ఏమిటిదంతా? రాధిక ఏమయింది? ఈ పెళ్ళి తూపులేంటో" అన్నాను

రాధికకేం బ్రదర్ బాగానే ఉంది" అన్నాడు.

"మరి ఆమెను ప్రేమించి .. మరి..."

"ప్రేమా...ఏంటిగురూ! సిల్లీ. అదో రొమాంటిక్ ఏజ్...చుట్టూ ఉన్నవాళ్ళని చూసి ఉత్సాహపడిపోతాం. మొగాడికా వయసుకి తన్ని ఆరాధించేందుకు కిత్తు కావాలి తన ఉనికిని స్వర్గంగా భరించగలిగే ఒడుందనే ఊహ కావాలి తన కోసం పరితపించే ఒడుందనుకోవటం మనకో గర్వం. అందుకోసం మనసు ఆరాటపడుతుంది. దాన్ని మనం ప్రేమా అంటాం అదో బిమ్మిరి. ఆ బిమ్మిరిప్పుడు వదిలిపోయింది నాకు.

ఇంకో జోక్ చెప్పనా? రాధిక ఉన్నవాళ్ళమ్మాయి కాదు మొగుణ్ణి కొనుక్కునే తాహతు ఆమెకు లేదు. అందుకోసం ఆమె...ఆమె కుటుంబం...ఎంతో కష్టపడి...సేవలు గ్రాటా చేసి... సాలె గూడులాంటి కలని అల్లి ఉంచేరు. నేను చిక్కుకోలేదు లక్కీ"

చాలాసేపు నాకు ఆవేశంతో నోటమాట రాలేదు.

"ఒరేయ్ ఫూల్ ఈ ఉద్యోగం నీలో ఎంత మార్పు తెచ్చిందిరా" అన్నాను గొంతు పెగల్చుకుని.

"మార్పు మనిషి సహజం బ్రదర్ కిటికీనేల మీద కూర్చుని భోంచేస్తున్నామనుకో ఆ స్థితి ఎంతో ఎంతో ఉత్తమమైనదని ఉపన్యసిస్తాం. అదే ఆదర్శంగా భావిస్తాం అయితే ఎదురుగా బల్లమీద భోజనం ఉన్నప్పుడు...నేల భోజనం ఉత్తమమైనదని చెప్పంటావా? ఏ ఉద్యోగం లేని స్థితిలో... రాధిక నాకూ అందుకు తగ్గదాంతే ఇప్పుడు కాదు రాధిక నాకు కాకపోతే మరొకడికి గేలం వేస్తుంగాదు" అన్నాడు

ఇంకా వాడితో నేనేం మాట్లాడగలను నేను చేయగలిగేది మాత్రం చేశాను వాడయ్యని ఆ సంబంధం వదులుకొనేలా మాత్రం చేశాను ఒకటి రెండుసార్లు తీవ్రంగా అనిపించింది. రాధిక ఇంటికి వెళ్ళి వాడిప్పటి అవతారం చెబుదామని. అయితే అతని స్నేహితుడినైన నా గుణగణాల్ని వాళ్ళెందుకు విశ్వసిస్తారనిపించి ఊరుకున్నాను.

ఇదంతా జరిగిన మూడేళ్ళ వరకు మళ్ళా ప్రసాద్ సంగతి నాకేం తెలియలేదు ఆ ఊరి కాలేజీకింది నాకు బదిలీ కావటంతో ప్రసాద్‌కి నాకు లింకు పూర్తిగా తెగిపోయింది.

ఒకరోజు బస్ స్టాప్‌లో నిలబడి నేనుండగా ఎవరో ఒకామె పలకరించటంతో పక్కకు చూశాను.

రాధిక నమస్కరించింది.

ఆమె నా విధంగా కల్సుకోవటం ఆశ్చర్యం కలిగించింది.

పట్టుచీరా మెడలో మంగళసూత్రాలు చూశాక గాని కాస్త తేలిగ్గా ఊపిరి వదిలేను.

"మాస్టారూ! మీరీ ఊళ్ళో ఉన్నారా?" అందామె

తలూపేను. ఏ ప్రశ్న వేయటానికైనా భయమే

కాస్సేపు సందర్భం లేని కుశలప్రశ్నలయిన తర్వాత "నేనూ...ప్రసాద్...కూడా...మేరేజ్ ఇన్విటేషన్ ఇవ్వాలనుకున్నాం...మీరెక్కడకు వెళ్ళారో తెలియలేదు" అందామె.

"ప్రసాద్‌కి మీకు వివాహమైందా?" ఆశ్చర్యం దాచుకోలేక పోయాను.

ఆమె చిరునవ్వు నవ్వింది.

"అవును వివాహమే అయింది..." అందామె



ఎవరు ?

హైద్రాబాదు వెళ్ళి ఒళ్ళంతా దెబ్బలతో వచ్చాడు రాజా

"ఎవరు కొట్టార్రా నిన్ను?" అడిగాడు రమేష్

"శాంతి సంఘం సభ్యులు..." చెప్పాడు రాజా.

-జాకిర్ హుస్సేన్ (దోర్నకల్)

ఖాళీగా ఉన్న బస్‌స్టాప్‌ని చూస్తూ

"అంటే"

"మేమిద్దరం కల్సి ఉండటం లేదు"

"అదేం"

"ఆయన ఉద్యోగం రాగానే తప్పించుకుని తిరగటం మీకు తెల్సుగా?"

నేను తలూపి ఊరుకున్నాను.

"ఇంతలో ఆయనదుర దృష్టంకొద్దీ...నా పట్టుదలవల్లో నాకూ బేంకులో ఆఫీసర్ సెలక్షన్ వచ్చింది".

"ఈజ్...ఇట్...వెరీగుడ్...కంగ్రాట్యులేషన్స్"

"ఆగండి. తొందరపడి అభినందనలు చెప్పకండి పూర్తిగా విన్న తర్వాత చెప్పండి"

"చెప్పు"

"మా ప్రేమకథకు పబ్లిసిటీ ఎక్కువయిపోవటంతో ప్రసాద్‌కింకా తగిన సంబంధం రాలేదు. అదే సమయంలో నాకు ఉద్యోగమొచ్చింది బేంకులో ఆఫీసర్ ఉద్యోగం. మా వాళ్ళంతా వద్దన్నారు అయినాసరే...నేను ప్రసాద్‌నే పెళ్ళి చేసుకుంటాననే పట్టుబట్టాను. పెళ్ళి చేసుకున్నాను"

"వెరీగుడ్"

"ఆగండి పెళ్ళే జరిగింది. ఆ మర్నాడే... నేను ట్రాన్స్‌ఫర్ చేయించుకుని ఈ ఊరొచ్చేశాను పెళ్ళి ఆడదానికే జైలు కాదు. మగాడికీ జైలే...అదే జరిగింది"

"అంటే...ఇప్పుడు ప్రసాద్ పెళ్ళి చేసుకుని ఆ ఊళ్ళోనే ఒంటిగా ఉంటున్నాడా?"

"లేదు ట్రాన్స్‌ఫర్ మీద ఈ ఊరొచ్చేడు. నన్ను లొంగదీయాలని ప్రయత్నం చేశాడు. ఆఫీసులో గుమస్తాగా నా దగ్గర అవమానాలు పాలయ్యేడు సమాజం పరిహాసానికి పాత్రు

144 సెక్షన్



రియేడు ఈ ఊళ్ళో వేరుగా ఉన్నాడు కొన్నాళ్ళు"

"ఇప్పుడెక్కడున్నాడూ?"

"లాంగ్ లీవ్ పెట్టుకుని వాళ్ళూరు వెళ్ళిపోయాడు. విడిగా ఉండటమూ లేదు... నా నుంచి విడాకులూ పొందనూ లేదు. మరో ఆడదాని జీవితాన్ని నాశనం చేయలేడు" ఆఖరిమాట అనేసి కంటినీరు నాకు కనబడకూడదని కాబోలు తల తిప్పుకుంది.

కొన్ని క్షణాలు నేను మాట్లాడలేదు. ఆ తర్వాత నేను మెల్లిగా అన్నాను.

"అతనిమీద కక్షతో నీ జీవితాన్ని నువ్వు కాల్చుకుంటున్నావ్"

ఆమె దెబ్బతిన్నట్టు టక్కున నాకేసి తిరిగింది.

"నా బతుకేమయిపోయినా నాకు లక్ష్యంలేదు. నన్ను వంచించటానికి అతను సిద్ధపడ్డప్పుడే... నా గుండె బండయిపోయింది మాష్టారూ! ఆ తర్వాత భగవంతుడే అవకాశం నాకిచ్చిందీ.. తరతరాలుగా ఆడదాన్ని అన్యాయం చేస్తున్న మగజాతిలో ఒక్కడికి బుద్ధి చెప్పటానికే మీరిప్పుడు ప్రసాద్‌ని చూస్తే గుర్తు పట్టలేరు గోగుపుల్లలా అయిపోయాడు" ఆమె ఎర్రబడిన ముఖంతో అంది.

అది ప్రేమో కక్షో నాకర్థం కాలేదు లేక రెండింటికీ మధ్య అంతర్యుద్ధమో.

"అదిగో బస్ వస్తోంది. టౌన్ హాల్ ఎదురుగా మా బ్యాంక్ ఉంది. ఎప్పుడైనా రండి" అంటూ ఆమె బస్ ఎక్కి వెళ్ళిపోయింది.

మగవాడు తల్చుకుంటే ఆడదాని జీవితాన్ని నాశనం చేయగలననుకోవటం భ్రమే. ప్రేమ చూపించగల కారుణ్యమూర్తి స్త్రీ-అదే స్త్రీ అంత కాఠిన్యమూర్తి కాగలదనిపించింది.

ఏదైనా ప్రసాద్‌కి చెప్పుదెబ్బ కొట్టిన రాధికను మనసులోనైనా అభినందించకుండా ఉండలేక పోయాను. ఈ లవ్‌గేమ్‌లో గెలుపెవరిదీ? ఏమో? రిఫరీగా ఉన్న నేనే చెప్పలేను.

*



## పని?

కమ్యూనిస్టులు విజృంభించిన రోజుల్లో ఒక విదేశీయుడు ఇటలీలో పర్యటిస్తున్నాడు. అతనికి గడ్డపార పట్టుకెళుతున్న ఓ కార్మికుడు కనిపించాడు.

"మీకు వారంలో ఎన్నిరోజులు పని వుంటుంది?" అడిగాడు యాత్రికుడు.

"రెండు రోజులు"

"ఒకవేళ ఇటలీ పూర్తిగా కమ్యూనిస్టుల వశమైతే వారంలో ఎన్నిరోజులు పని వుంటుందో చెప్పగలవా?"

"ఊహించగలను. అప్పుడు నేను రాత్రింబవళ్ళు నిద్ర లేకుండా పనిచెయ్యాల్సి వుంటుంది"

"ఇంతకీ మీరు చేసే పని?"

"స్మశానంలో సమాధులకు గోతులు తవ్వడం" చెప్పాడా కార్మికుడు

-డి. సత్యమూర్తి (అమలాపురం)

ఆరోగ్యవంతమైన జీవితానికి
ఆరోగ్యకరమైన రక్షణ
జండు చ్యవనప్రాశ
స్పెషల్
ఆరోగ్యదాయకమైన శుద్ధమైన నేతితో తయారు చేయబడినది


మీ కుటుంబాన్ని స్వస్థంగా ఉంచండి
3-Brothers/ZCS/Tel/R